సహకార స్ఫూర్తి

విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అంతర్గత పత్రిక

సంపుటి 1 సంచిక 2 జూలై - సెప్టెంబర్ 2026

త్రైమాస పత్రిక

VCBకి RBI ప్రోత్సాహక బహుమతి





విద్యార్థులకు విద్యాప్రతిభా పురస్కారాలు

సహకార స్ఫూర్తి త్రైమాసిక పత్రిక
సంపుటి - 1
సంచిక - 2

సంపాదకులు
డా॥ చెలికాని కృష్ణమోహన్ రావు,

సంపాదక వర్గం
సి.ఎ. వి. చంద్రశేఖర్
సి.హెచ్. కోటేశ్వరరావు
ప్రొ॥ ఎన్. అంజయ్య
సి.ఎమ్.ఎ. జొన్నలగడ్డ ప్రసాద్
సి.ఆర్. సుకుమార్
ఎమ్.వి.ఎస్.ఎస్.ఎన్.ఎస్.ప్రసాద్

సమన్వయ కర్త
శ్రీలేఖ మన్నే

Published by
THE VISAKHAPATNAM COOPERATIVE BANK LTD

CENTRAL OFFICE :
47-3-27/3, 5th Lane, Dwarakanagar, Visakhapatnam-530 016

Printed at
MODERN POWER PRESS
Visakhapatnam

1. వీసీబీకి ఆర్బీఐ ప్రోత్సాహక బహుమతి
చిన్నం కోటేశ్వరరావు

2. మళ్ళీ వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లోకి
సిఆర్ సుకుమార్

3. నిరంతర అభ్యాసమే విజయానికి బాట
శ్రీమతి బుడతల ప్రతిభ

4. Understanding the Contradictions of Cooperative Banking
Dr. C. Krishna Mohan Rao


5. రూ.55.48 లక్షలతో మెరిట్ విద్యార్థులకు వీసీబీ క్యాష్ అవార్డ్స్
శ్రీమతి వి.వి.బి. వరలక్ష్మి

6. Gehun vs Gulab
PV Narsimaha Murthy

7. The Digital and AI Transformation in Banking Sector.
CMA J Prasad

8. The Boy Who Broke The Bank
Humorous story by Ruskin Bond

9. TDS, FORM 16 AND ITR – PRACTICAL NOTES FOR BANKERS
K Santhosh Kumar



బ్రాంచీలకు నిరంతరం డెఫ్ అకౌంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు అందిస్తున్న విశాఖపట్నంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఐటి విభాగం ఉద్యోగస్తులు

వీసీబీకి ఆర్బీఐ ప్రోత్సాహక బహుమతి



చిన్నం కోటేశ్వరరావు
డైరెక్టర్

సహకార రంగంలో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సహకార అర్బన్ బ్యాంకుగా ప్రజలకు సేవలు అందిస్తున్న ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు 111 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) నుంచి తొలిసారి ప్రత్యేక నగదు ప్రోత్సాహకం అందుకోవడం మనందరికీ గర్వకారణం. సహజంగా సహకార అర్బన్ బ్యాంకుల నిర్వహణలో ఆర్బీఐ నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిన అనేక సందర్భాలలో జరిమానాలు విధించడం ఇటీవల తరచూ మనం చూస్తున్నాం. ఇదే నేపథ్యంలో ఖాతాదారుల సొమ్ము భద్రత కోసం ఆర్బీఐ లక్ష్య సాధనలో అంకితభావంతో క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ ఫలితాలు సాధిస్తే ప్రత్యేక నగదు ప్రోత్సాహకం ఇస్తుంది. అయితే ఆర్బీఐ ప్రత్యేక ప్రోత్సాహకం ప్రకటించక ముందు నుంచే డెఫ్ ఖాతాలోని సొమ్మును ఆయా ఖాతాదారులను గుర్తించి అప్పగించే పనిని నిరంతర కార్యక్రమంగా నిర్వహిస్తోంది మన బ్యాంకు. ఆర్బీఐకి చెందిన డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ ఎవేర్‌నెస్ ఫండ్(డెఫ్) నిధికి దేశంలోని బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు క్లెయిమ్ చేయని డిపాజిటర్ల సొమ్ము చేరడంతో **'బ్యాంకుల్లో మీ డబ్బు మర్చిపోయారా? అయితే మీ డబ్బు– మీ హక్కు'** అంటూ ఆర్బీఐ ప్రచారం చేస్తూ వీటిని ఖాతాదారులకు తిరిగి అప్పగించాల్సిన ప్రాధాన్యతను తెలియజేస్తూ బ్యాంకులను అప్రమత్తం చేస్తుంది. 2026 నాటికి దేశంలోని అన్ని బ్యాంకుల నుంచి రూ.83 వేల కోట్లకు పైగా సొమ్ము డెఫ్ నిధికి చేరింది. వీటిలో ప్రభుత్వరంగ బ్యాంకులకు చెందినవే రూ.60,518 కోట్ల వరకు ఉన్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థ అంతటా క్లెయిమ్ చేయని డిపాజిట్ల సమస్య పరిష్కారం, వేగవంతమైన చెల్లింపులను సులభతరం చేయడం కోసం 2025 అక్టోబరు ఒకటో తేదీ నుంచి 2026 సెప్టెంబరు 30వ తేదీ వరకు సంవత్సరంపాటు కొనసాగేలా బ్యాంకులకు నగదు ప్రోత్సాహకం ప్రకటించింది. డెఫ్ ఖాతాదారులకు గుర్తించి వారి సొమ్ము అప్పగించిన బ్యాంకులకు ఈ ప్రోత్సహకం వస్తుంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో మన బ్యాంకులోని 8,821 ఖాతాలకు చెందిన రూ.1,14,22,759 లను మనం ఆర్బీఐ డెఫ్ నిధికి బదిలీ చేయాల్సి వచ్చింది. ఇప్పటివరకు 1,42,993 ఖాతాలకు చెందిన రూ.15.26 కోట్లకు పైగా బదిలీ చేశాం. ఆర్బీఐ ప్రత్యేక ప్రోత్సాహకం ప్రకటించక ముందు నుంచే అన్‌క్లెయిమ్డ్ డిపాజిటర్లను గుర్తించి సొమ్మును తిరిగి అప్పగించడం, ఇన్‌ఆపరేటివ్ ఖాతాలను పునరుద్ధరించడంలో మన బ్యాంకు సిబ్బంది నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారు. దీంతో 2,680 ఖాతాలకు చెందిన రూ.1.34 కోట్లకుపైగా నిధులను డెఫ్ నిధి నుంచి ప్రజల సొమ్మును వెనక్కి రప్పించి డిపాజిటర్ల చేతికి ఇవ్వడంలో మన సిబ్బంది చొరవ ప్రత్యేకం. ఈ క్రమంలోనే రూ.8,92,152 నగదు ప్రోత్సాహకం మన బ్యాంకునకు దక్కింది. 2025 డిసెంబరు క్వార్టర్‌లో 1,832 అకౌంట్లకు సంబంధించిన సొమ్ము తిరిగి అప్పగించినందుకు రూ.6,10,742, 2026 మార్చి క్వార్టర్‌లో 985 అకౌంట్లకు సంబంధించిన సొమ్ము అప్పగించినందుకు రూ.2,81,420 సొమ్ము మనకు ఇప్పటికే అందింది. 2026 జూన్ క్వార్టర్‌లోనూ మరో 1,161 అకౌంట్లకు సంబంధించి మరో రూ.6,79,244 మొత్తం త్వరలో రానుంది. మన బ్యాంకు పాలక వర్గం ముందుచూపు, సూచనలు, సిబ్బంది ప్రత్యేక కృషి ఫలితంగా రిజర్వు బ్యాంకు నుంచి మొత్తం రూ.15,71,406 ప్రోత్సాహకం రావడం ఆనందదాయకం.

రిస్క్ బేస్డ్ ప్రేమ్ వర్క్‌లో 0.04 శాతం ప్రీమియం తగ్గింపు

డిపాజిట్ ఇన్స్యూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ. ఏదైనా బ్యాంకు ఆర్థిక సంక్షోభంలో పడినా, మూతబడినా ఆ బ్యాంకుల్లోని డిపాజిటర్ల సొమ్ముకు భద్రత కల్పిస్తూ ప్రతి డిపాజిటర్‌కు రూ. 5 లక్షల వరకు డీఐసీజీసీ బీమా రక్షణ కల్పిస్తుంది. బీమా రక్షణ కోసం ఖాతాదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేదు. బ్యాంకులు మాత్రమే చెల్లిస్తాయి. ఈ నేపథ్యంలో బ్యాంకుల ఇంటర్నల్ రేటింగ్ ప్రకారం రిస్క్ తక్కువ ఉన్న బ్యాంకులకు డీఐసీజీసీకి జమచేయాల్సిన ప్రీమియంలో కొంత తగ్గింపును ఆర్బీఐ ప్రకటించింది. ఆర్బీఐ లైసెన్స్ ద్వారా ఆర్థిక కార్యకలాపాలు కొనసాగించే ప్రతి ఆర్థిక సంస్థ డిపాజిటర్ల రక్షణ కోసం ఈ ప్రీమియం చెల్లించాల్సిందే. మన బ్యాంకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్ల మొత్తానికి ప్రీమియం కింద 0.12 శాతం చొప్పున రూ. 6.28 కోట్లు చెల్లించింది. రిస్క్ బేస్డ్ ఫ్రేమ్ వర్క్ బ్యాంకుల పునరుద్ధరణ ప్రక్రియలకు సంబంధించిన నిబంధనల ప్రకారం 2026 ఏప్రియల్ ఒకటో తేదీ నుంచి డీఐసీజీసీ ప్రీమియం తగ్గింపు ప్రక్రియను అమలు చేస్తుంది. డిపాజిట్ ఇన్స్యూరెన్స్ ఫండ్‌కు ఎక్కువకాలం పాటు మేజర్ నష్టాలు లేదా క్లెయిమ్ పేఅవుట్లు లేకుండా సహకారం అందించిన బ్యాంకులకు ఈ ఇన్సెంటివ్ దక్కుతుంది. ఈ నేపథ్యంలో మన బ్యాంకు చెల్లించాల్సిన ప్రీమియంను 0.12 శాతం నుంచి 0.08 శాతం తగ్గించడంతో 2026-27 ఆర్థిక సంవత్సరం ఫస్ట్ క్వార్టర్‌కు రూ. 2.17 కోట్లు మాత్రమే చెల్లించాలని ఆర్బీఐ సూచించడంతో రూ. 6.10 లక్షల వరకు మన బ్యాంకునకు లబ్ధి చేకూరడం బ్యాంకు పాలకవర్గం పటిష్ఠ నిర్ణయాలు, సిబ్బంది పనితీరుకు దక్కిన మరో గౌరవం

డెఫ్ నిధిలోకి డిపాజిటర్ల సొమ్ము ఎలా వెళ్తుందంటే

చాలా మంది బ్యాంకుల్లో పొదుపు ఖాతాలు తెరిచి పదేళ్ళపాటు వాటిని పట్టించుకోకపోవడం, మరణించిన వ్యక్తుల నామినీలకు సమాచారం లేక కనీస లావాదేవీలు నిర్వహించక పోవడంతో ఆయా ఖాతాలు ఇన్‌యాక్టివ్‌గా మారిపోతాయి. సేవింగ్స్ ఖాతాలు లేక కరెంటు ఖాతాలు గానీ, ఏ రకమైన డిపాజిట్లు గానీ, బ్యాంకు జారీ చేసిన డిమాండ్ డ్రాఫ్ట్‌లు, పే ఆర్డర్లు వంటి చెక్కులకు సంబంధించి లావాదేవీలు నిర్వహించకపోయినా ఆయా ఖాతాల్లోని నగదుతోపాటు అప్పటి వరకు చెల్లించాల్సిన వడ్డీతో సహా రిజర్వు బ్యాంకులోని డెఫ్ అకౌంట్‌కు బదిలీ చేయాలని 12 ఏళ్ళ క్రితమే ఆర్బీఐ బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నిధినే డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎవేర్‌నెస్‌ఫండ్(డెఫ్) అని పిలుస్తారు. దేశంలోని అన్ని బ్యాంకుల నుంచి డెఫ్ నిధికి రూ. 87 వేల కోట్లకు వరకు డిపాజిటర్ల సొమ్ము చేరినట్టు ఒక నివేదిక. వాస్తవానికి ఏదైనా బ్యాంకులో రెండేళ్ళకు మించి లావాదేవీలు నిర్వహించని ఖాతాలు ఉంటే అలాంటి వాటిని లావాదేవీలు లేని ఖాతాలుగా నిలిపి వేయాలని, తిరిగి ఆ ఖాతాలను పునరుద్ధరించాలంటే తాజా చిరునామా ధృవీకరణతోపాటు అన్ని కేవైసీ డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాత మాత్రమే కార్యకలాపాలకు అనుమతించాలని ఆర్బీఐ నిర్దేశించింది. ఇలాంటి ఖాతాల్లో దేశవ్యాప్తంగా బ్యాంకుల్లోని ప్రజల సొమ్ము దాదాపు రూ. 1.50 లక్షల కోట్లు ఉన్నట్టు వెల్లడించింది. ఇలాంటి ఖాతాల్లోని సొమ్ముకు ఆయా డిపాజిట్‌దారులు, ఖాతాదారులను గుర్తించి ఆర్బీఐ ప్రకటించిన ఏడాదిలోపు వారికి అందజేసిన బ్యాంకులకు నగదు ప్రోత్సాహకం ప్రకటించిన నేపథ్యంలోనే మన బ్యాంకునకు ఈ ప్రోత్సాహకం దక్కింది.

వెతికి సొమ్ము అప్పగించడంతో అంతులేని ఆనందం

డెఫ్ ఖాతాదారులను గుర్తించి సొమ్మును తిరిగి అప్పగించడం కోసం ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది అనుసరించిన ప్రత్యేక వ్యూహం ఎంతో మంది ఖాతాదారులను ఆనందంలో ముంచెత్తింది. ఈ బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన డబ్బును మర్చిపోయిన వారు, డిపాజిటర్లు చనిపోయిన సందర్భంలో వారి వారసులకు విషయం తెలియని పరిస్థితుల్లో బ్యాంకు సిబ్బంది వారిని వెతుకుంటూ వెళ్ళి అప్పగించిన సందర్భాల్లో డిపాజిట్లు బ్యాంకు పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. విశాఖ నగరంలో గాజువాక బ్రాంచ్‌లో 2006 సెప్టెంబరు 14వ తేదీన కొమ్మ త్రిమూర్తులు డిపాజిట్లు వేశారు. 2018 జూన్‌లో ఈ ఖాతాలోని సొమ్ము డెఫ్ నిధికి చేరడంతో మన బ్యాంకు సిబ్బందిని వారి ఆచూకీ కోసం అనేక ప్రయత్నాలు చేసి ఎట్టకేలకు గుర్తించి కేవైసీ డాక్యుమెంట్లు సమర్పించడంతో 2023 డిసెంబరులో క్లెయిమ్ చేయడంతో రూ. 1,37,223 నగదు వారి చేతికి అందిన క్షణం వారు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. సీతంపేట బ్రాంచిలో 2002 జనవరి 29వ తేదీన ఖాతాదారులు తప్పిట్ల యామిని కౌశల్, టీ సురేషన్‌కు చెందిన సేవింగ్ అకౌంట్ ఓపెన్ చేశారు. దీనిలో సొమ్ము ఉన్న విషయాన్ని మర్చిపోయి లావాదేవీలు నిర్వహించక పోవడంతో 2021 ఆగస్టు 31వ తేదీన ఈ సొమ్ము డెఫ్ నిధికి బదిలీ అయ్యింది. అనేక ప్రయత్నాల అనంతరం ఎట్టకేలకు ఆయా ఖాతాదరులకు సమాచారం ఇవ్వడంతో 2023 డిసెంబరు 31వ తేదీన క్లెయిమ్ చేయడంతో రూ. 2,04,628 మొత్తం వారికి తిరిగి అప్పగించడంతో మన సిబ్బంది చూపిన చొరవ స్ఫూర్తిదాయకం. ఇలా ఎంతో మంది డెఫ్‌కు మళ్ళిన సొమ్మును బ్యాంకు సిబ్బంది తిరిగి ఇవ్వడం నిత్య ప్రయక్రియగా కొనసాగుతోంది. దీంతోపాటు అసలు డెఫ్ నిధికి ఖాతాదారుల సొమ్ము మళ్లించకుండా ముందుగానే వారిని గుర్తించి ఇన్‌ఆపరేటివ్ అకౌంట్లును పునరుద్ధరించే ప్రక్రియను బ్యాంకు సిబ్బంది రోజు వారీ విధుల్లో ఒకటిగా చేర్చడం మంచి పరిణామం.

మీ డబ్బు ఏ బ్యాంకులో ఉందో గుర్తించడం ఇలా..

దేశంలోని వివిధ బ్యాంకుల్లో క్లెయిమ్ డిపాజిట్లను ప్రజలు గుర్తించుకునేందుకు వీలుగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గమ్ పోర్టల్(udgam portal)ను ఏర్పాటు చేసింది. ప్రతి బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొదటి వంద డిపాజిట్లను 100 రోజుల్లోగా గుర్తించి పరిష్కరించేందుకు 2023 జూన్ ఒకటో తేదీ నుంచి అదే ఏడాది అక్టోబరు 8వ తేదీ వరకు బ్యాంకుల కోసం '100 డేస్ 100 పేస్' అనే ప్రచారాన్ని కూడా నిర్వహించింది. మరింత సులభతరం చేసేందుకు ఈ ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఖాతాదారు మరణించినప్పటికీ అటువంటి క్లెయిమ్‌లను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసేలా ఆర్బీఐ ప్రకటించింది. మూడు సులభమైన పద్ధతులను అనుసరించాలని ప్రజలకు సూచించింది. ఏదైనా బ్యాంకుల్లో సొమ్ము ఉన్నట్లు గుర్తిస్తే మీ బ్యాంకు ఖాతాను, వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తోంది. క్లెయిమ్ ఫారాలను పూర్తి చేయడం, ఆధార్ లేక పాన్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, అకౌంట్ వివరాలతో కూడిన పత్రాలను సమర్పించాలని సూచిస్తోంది. ఖాతాలోని నామినీలు ఉంటే మరింత సులభతరం అవుతుందని, 15 రోజుల్లోపు క్లెయిమ్ పరిష్కారమవుతుందని ఆర్బీఐ పేర్కొంటున్న నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది.





సి,ఆర్, సుకుమార్,
డైరెక్టర్

(సహకార బ్యాంకులు ప్రేక్షక పాత్ర వహించే సమయం కాదు ఇది)

గ్రామాల్లో నగదు చెలామణి తగ్గిపోతే.. ఎటు చూసినా నిరాశ, నైరాశ్యమే అలుము కుంటుంది. ఎక్కడా సందడి ఉండదు. పచారీ కొట్లలో కొనేవాళ్లు కనిపించరు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అమ్మే షాపుల నిర్వాహకులు ఎవరు వస్తారా.. అని ఎదురుచూస్తుంటారు. ఎన్నో దుకాణాలు పొద్దెక్కక ముందే మూతపడతాయి. రైతుల చేతుల్లో నగదు లేకపోవటమే దీనికి ప్రధాన కారణం. కానీ ఒక దగ్గర మాత్రం హడావుడి కనిపిస్తోంది. అదే వడ్డీ వ్యాపారుల ఇళ్ల దగ్గర. అత్యవసర పరిస్థితుల్లో డబ్బు కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన రైతులు వడ్డీ వ్యాపారుల ఇళ్ల ముందు పడిగాపులు కాయటం కనిపిస్తోంది.

ఇది ఎక్కడో కాదు. మనదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రస్తుత పరిస్థితి ఇదే. ఎంతో ఆందోళనకరమైన సంకేతాలు గ్రామీణ భారతదేశం నుంచి లభిస్తున్నాయి. మహారాష్ట్రలోని ప్రాథమిక సహకార సంస్థల నుంచి ఒడిశా లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వరకూ.. ఆయా సంస్థల ఆస్తి అప్పుల పట్టీలను (బ్యాలెన్స్ షీట్) గమనిస్తే ఇదే కనిపిస్తుంది. ఇప్పుడు అసలు ప్రశ్న.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందా..? అనేది కాదు. మనదేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ ఈ ఒత్తిడి సంకేతాలను సకాలంలో గుర్తిస్తోందా..? అనేదే ముఖ్యమైన అంశం.

గ్రామీణ ఆదాయాల్లో ఏదీ వృద్ధి?

భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక వార్షిక వృద్ధి నమోదు చేస్తున్న పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 7.7 శాతం వృద్ధి నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ప్రకటించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో నమోదైన 7.1 శాతం కంటే ఇది ఎక్కువ. అంతేకాదు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్, మే, జూన్ మాసాలు..) లో ఆకర్షణీయంగా 7.8 శాతం వృద్ధి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పూర్తి కాలానికి కనీసం 6.9- 7 శాతం వృద్ధి ఉంటుందని అంచనా. కానీ ఈ వృద్ధి గణాంకాలు గ్రామీణ భారత దేశంలోని వాస్తవిక పరిస్థితులను ఆవిష్కరిస్తున్నాయా..? అనే ప్రశ్నకు లేదు.., అనే సమాధానమే లభిస్తుంది.

ఈ ఏడాది జులైలో నాబార్డు నిర్వహించిన సర్వే గ్రామీణ భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని సమూలంగా వివరించింది. "రూరల్ ఎకనామిక్ కండిషన్స్ అండ్ సెంటిమెంట్స్ సర్వే (ఆర్ఇసిఎస్ఎస్), రౌండ్- 12" అనే పేరుతో నిర్వహించిన ఈ సర్వే ఎంతో ఆందోళనకరమైన చిత్రాన్ని బహిర్గతం చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 20,000 కుటుంబాల స్థితిగతులపై ఈ సర్వే నిర్వహించారు. కేవలం 27.7 శాతం గ్రామీణ కుటుంబాలు మాత్రం ఏడాది కాలం క్రితంతో పోల్చితే అధిక ఆదాయాన్ని ఆర్జిస్తున్నట్లు ఈ సర్వేలో తేలింది. సర్వే చరిత్రలోనే అతి తక్కువ నిష్పత్తి ఇదే. అంతకంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.., 52.6 శాతం కుటుంబాలు తమ ఆదాయాల్లో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేయటం. మరో 19.8 శాతం కుటుంబాలు తమ ఆదాయాలు క్షీణించినట్లు వెల్లడించాయి. దీని ప్రకారం చూస్తే, గత ఏడాది కాలంలో దాదాపు ప్రతి నాలుగు కుటుంబాల్లో, మూడు కుటుంబాల వాస్తవిక ఆదాయాల్లో ఎటువంటి వృద్ధి లేదని స్పష్టమవుతోంది. ఇది తీవ్రమైన సమస్య. గత ఏడాది నవంబరులో 42.2 శాతం కుటుంబాలు తమ ఆదాయాల్లో వృద్ధి సాధించినట్లు వెల్లడించాయి. అప్పటి నుంచి క్రమం తప్పకుండా గ్రామీణ కుటుంబ ఆదాయాల్లో తగ్గుదల నమోదవుతోంది. రోజురోజుకీ పతనావస్థ స్పష్టంగా కనిపిస్తోంది.

స్థూల ఆర్థిక వ్యవస్థ క్షీణించటం దీనికి చాలా వరకూ కారణం. గ్రామీణ రిటైల్ ద్రవ్యోల్బణం 2026 ఏప్రిల్లో 3.74 శాతం ఉండగా, ఆ తర్వాత నెలలోనే 4.25 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఆదాయాల్లో సింహభాగాన్ని ఆహారం, ఇంధనంపై వెచ్చిస్తారు. అటువంటి ప్రజల కొనుగోలు శక్తిని ద్రవ్యోల్బణం దెబ్బతీస్తోంది. ఎల్నినో ముప్పు వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వ్యవసాయం ఎంతమాత్రం అనుకూలంగా లేదు. వర్షపాతం సాధారణ స్థాయి కంటే ఎంతో తక్కువగా నమోదైంది. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు మందకొడిగా ఉన్నాయి. దీనివల్ల వ్యవసాయ ఆదాయాలు తగ్గిపోయాయి. ఒకపక్క ఆదాయాలు తగ్గిపోయి మరోపక్క ఖర్చులు పెరిగి గ్రామీణ ప్రజలు కష్టాల్లో చిక్కుకుపోతున్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అధిక వినియోగమే బలమైన పునాది. అది కూడా బలహీనపడిపోతోంది. అధిక వినియోగాన్ని నమోదు చేసిన గ్రామీణ కుటుంబాల సంఖ్య ఈ ఏడాది జులై నాటికి 74.1 శాతానికి తగ్గిపోయింది. ఇది 75 శాతం కంటే తగ్గటం ఈ సర్వే చరిత్రలో రెండవసారి మాత్రమే. పొదుపు మొత్తాల స్థితిగతులు ఇంకా దారుణంగా ఉన్నాయి. అధికంగా పొదుపు నమోదు చేసిన కుటుంబాల సంఖ్య 17.8 శాతం మాత్రమే. ఇంత కనిష్ట శాతం గతంలో ఎన్నడూ నమోదు కాలేదు. అధికంగా పొదుపు చేయటానికి తగినట్లుగా ఆదాయాలు ప్రజలకు లేనట్లుగా తెలిసిపోతోంది. అదే సమయంలో మూలధన పెట్టుబడులు సైతం క్షీణించాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు.. పంపుసెట్లు, పాడి సంపద, కోళ్ల పెంపకం.. వంటి వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలపై పెట్టుబడులు పెడుతుంటారు. ఈ పెట్టుబడులు తగ్గిపోయినప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక నష్టాలు చోటుచేసుకుంటాయి.

బ్యాంకుల ప్రేక్షక పాత్ర..

ఈ సర్వేలో అత్యంత ఆందోళన కలిగించే అంశం గ్రామీణ ప్రాంత ఆదాయాలు తగ్గిపోవటం మాత్రమే కాదు. అంతకంటే ముఖ్యమైనది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాదిగా నిలిచే అంశం అయిన రుణ లభ్యత. ఇందులో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీలు), సూక్ష్మ రుణ సంస్థలు (మైక్రో ఫైనాన్స్) ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయి. ఈ ఏడాది జులై నాటికి ఈ అధికారిక రుణ సంస్థల వాటా గ్రామీణ రుణ పరపతిలో 51 శాతానికి పడిపోయింది. అంతకు ఎనిమిది నెలల క్రితం ఇది 58.3 శాతం ఉంది. అంటే బ్యాంకులు, ఆర్థిక సంస్థలు జారీ చేసే గ్రామీణ ప్రాంత రుణాలు కొద్దికాలంలోనే 7.3 శాతం (730 బేసిస్ పాయింట్లు) తగ్గిపోయినట్లు తెలుస్తోంది. ఆ స్థానంలో వడ్డీ వ్యాపారులు అడుగుపెడుతున్నారు. అనధికారిక వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతున్న గ్రామీణ కుటుంబాల నిష్పత్తి రికార్డు స్థాయిలో 26 శాతానికి పెరగటం ఈ అంశాన్ని నిర్ధారిస్తోంది. ఇందులో 16.2 శాతం మంది స్నేహితులు, బంధువుల నుంచి అప్పులు తీసుకోగా, 6 శాతం మంది పూర్తిగా వడ్డీ వ్యాపారులపై ఆధారపడ్డారు. మరో 1.4 శాతం కుటుంబాలు స్నేహితులు, బంధువులతో పాటు వడ్డీ వ్యాపారుల నుంచి కూడా అప్పులు తీసుకున్నాయి. బ్యాంకులు/ ఆర్థిక సంస్థల నుంచి మాత్రమే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి సైతం అప్పులు చేసిన కుటుంబాల సంఖ్య 25.3 శాతం ఉంది.

ఈ సర్వే ప్రకారం అనధికారిక రుణాలపై సగటు వడ్డీ రేటు ఎంతో అధికంగా 17.77 శాతం ఉంది. వ్యవసాయ రుణాలపై బ్యాంకులు వసూలు చేసే వడ్డీ కంటే ఇది ఎంతో ఎక్కువ. ఒక సీజన్లో పంట నష్టం జరగటం, వైద్య అత్యవసర పరిస్థితి ఎదురుకావటం లేదా వివాహ వేడుక.. వంటి పరిస్థితులు ఎదురయితే ఇంత అధిక వడ్డీ రేట్లతో అప్పులు చేసిన కుటుంబాలు రోడ్డున పడతాయి. ఆ కుటుంబాలు అప్పుల ఊబి నుంచి బయటకు రావటం దాదాపుగా అసాధ్యం. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకులు జారీ చేసే రుణాలు తగ్గిపోవటం కేవలం కుటుంబాలు, ప్రజలకు మాత్రమే కాదు, బ్యాంకింగ్ రంగానికి కూడా తీవ్రమైన నష్టం చేసే అంశమేనని గుర్తించాలి. ఇది ముంచుకొస్తున్న ఒక సామాజిక విషాదం.

అధికారిక రుణాలు ఎందుకు తగ్గిపోతున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఎందుకు వెనుకంజ వేస్తున్నాయి..?

ఇది లోతుగా అధ్యయం చేయాల్సిన అంశం. భారత రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) గణాంకాల ప్రకారం కిసాన్ క్రెడిట్ కార్డుల కింద ఉన్న రుణ బకాయిలు 2024-25లో కేవలం 3.9 శాతం మాత్రమే పెరిగాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఇది 10.8 శాతంగా ఉంది. గ్రామీణ కుటుంబాలకు సంస్థాగత రుణాల అవసరం ఎంతో పెరిగిన తరుణంలో ఈ క్షీణత సంభవించింది. ప్రాధాన్యతా రంగాలకు బ్యాంకులు జారీ చేసే రుణాల్లో వృద్ధి అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో 16.9 శాతం ఉండగా, 2024-25 నాటికి 12.5 శాతానికి తగ్గిపోయింది. 2025-26 లో ప్రాధాన్యతా రంగాలకు 32.50 లక్షల కోట్ల మేరుకు రుణాలు జారీ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, దాన్ని చేరుకునే పరిస్థితి లేదని తెలిసిపోతోంది.

కష్టాలు, నష్టాల్లో సహకార సంఘాలు

గ్రామీణ పరపతిలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్న సహకార రంగాన్ని గత మూడేళ్లుగా నష్టాలు పట్టిపీడిస్తున్నాయి. దాదాపు 400 రాష్ట్ర, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో 7,326 కోట్ల నష్టాలు నమోదు చేశాయి. కేవలం 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు రూ.1403 కోట్లు, రాష్ట్ర సహకార బ్యాంకులు రూ.35 కోట్లు, పట్టణ సహకార బ్యాంకులు రూ.1236 కోట్ల నష్టాలు మూటగట్టుకున్నాయి. వీటిని సాధారణ నష్టాలుగా భావించటానికి వీల్లేదు. సంస్థా గతమైన సంక్షోభానికి సంకేతాలు.

పట్టణ సహకార బ్యాంకుల స్థితిగతులు కొంత నయం. వ్యవసాయ రుణాల్లో పట్టణ సహకార బ్యాంకుల వాటా తక్కువ. వ్యాపార, ఆభరణాల తనఖా, వ్యక్తిగత రుణాల విభాగంలో పట్టణ సహకార బ్యాంకులు క్రియాశీలకంగా ఉంటాయి. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, జిల్లా సహకార బ్యాంకులు వ్యవసాయ రుణాల జారీలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. ఈ సంస్థలు ఆర్థికంగా బలంగా ఉండటం, రుణాల జారీకి అవసరమైన నిధులను కలిగి ఉండటంతో పాటు రైతుల ఆర్థిక స్థితిగతులను ఎప్పటికప్పుడు విశ్లేషించి, తదనుగుణంగా రుణాల జారీ ప్రణాళికను రూపొందించుకోవాలి. సంక్షోభ పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు ప్రయత్నించాలి. కానీ అటువంటి సానుకూలత కనిపించటం లేదు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, జిల్లా, కేంద్ర సహకార బ్యాంకులను ఎన్నో సమస్యలు పట్టి పీడుస్తున్నాయి.

2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నిర్వహణ ఖర్చులు రూ.80,000 కోట్లకు మించి పోయాయి. ఈ సంస్థల ఆదాయాలు- వ్యయాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల మనుగడే ప్రశ్నార్థకం కావచ్చు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సహకార బ్యాంకులు జారీ చేసే ఆహార రుణాలను అంతకు ముందు ఆర్థిక సంవత్సరం నాటికి ఉన్న ఆహార రుణ బకాయిల్లో సగానికి తగ్గించివేయాలని ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో మొత్తం రుణ కేటాయింపులు రూ.53,444 కోట్ల నుంచి రూ.41,000 కోట్లకు తగ్గిపోయి రుణ గ్రహీతలకు తగినంతగా అప్పులు పుట్టని పరిస్థితి ఎదురవుతోంది. కొన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలపై అధికంగా ఆధారపడుతున్నారు. అటువంటి చోట్ల ఆర్థిక వ్యవస్థకు అధిక నష్టం వాటిల్లుతోంది.

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, సహకార బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు తాత్కాలికమైనవి కాదు, ఇవి సంస్థాగత మైనవి. బలహీనమైన పాలనా వ్యవస్థ, రుణాల మంజూరులో రాజకీయ జోక్యం, అంతర్గత నియంత్రణలు సమర్థంగా లేకపోవటం, అధిక జీతభత్యాల భారం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవటంలో వెనుకబాటు. వంటి అవరోధాల వల్ల ఈ సంస్థలు సమర్థంగా ముందుకు సాగలేని పరిస్థితి ఉంది. ఇవి కేవలం ఒక సీజన్లో రుతుపవనాలు అనుకూలించి రుణాల జారీ పెరిగి, బకాయిల వసూళ్లు అధికంగా ఉన్నంత మాత్రాన తీరిపోయే సవాళ్లు కాదు. రాష్ట్ర, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను సమర్థంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆర్బీఐ ఒక కార్యాచరణ ప్రణాళికను (టర్న్-అరౌండ్ యాక్షన్ ప్లాన్) రూపొందించింది. వ్యాపార కార్యకలాపాల్లో వైవిధ్యం, సమర్థవంతమైన పాలన, వ్యయాలను తగ్గించుకోవటం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవటం. ఇందులో ఉన్నాయి. కానీ ఈ సంస్కరణల అమలు నత్తనడకన సాగుతోంది.

మనదేశంలో మూడంచెల సహకార బ్యాంకింగ్ వ్యవస్థ గ్రామీణ రుణపరపతి కార్యకలాపాల్లో అత్యంత క్రియాశీలకమైన పాత్ర పోషిస్తోంది. రాష్ట్ర, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఏసీఎస్) మారుమూల గ్రామాల్లో సైతం ప్రజలకు రుణ సేవలు అందిస్తున్నాయి. వాణిజ్య బ్యాంకింగ్

వ్యవస్థకు ఇంత శక్తి లేదు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్బీ) ఇటీవల కాలంలో కొంత ప్రగతి కనబరుస్తున్నాయి. ఆర్ఆర్బీ లకు స్థూల నిరర్ధక ఆస్తులు 2021-22 లో 9.1 శాతం ఉండగా, 2024-25 నాటికి 5.4 శాతానికి దిగివచ్చాయి. నికరలాభాలు రూ.6,820 కోట్లకు పెరగటం గమనార్హం. కానీ ఆర్ఆర్బలు సహకార బ్యాంకింగ్ వ్యవస్థ అంత విస్తృతమైన, బలమైన వ్యవస్థ కాదు. సహకార బ్యాంకులకు ఆర్ఆర్బిలు ప్రత్యామ్నాయం కాదు. రెండు వ్యవస్థలు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామీణ రుణపరపతి అవసరాలను తీర్చగలవు.

నిరర్ధక ఆస్తుల స్థితిగతులు

మనదేశంలో బ్యాంకింగ్ రంగం పరస్పర విరుద్ధమైన చిత్రాన్ని ఆవిష్కరిస్తోంది. గ్రామీణ పరపతి తగ్గిపోవటం, ఆర్థిక ఒత్తిళ్లు పెరిగిపోవటం ఒక ఎత్తయితే, బ్యాంకులకు నిరర్ధక ఆస్తులు గత 13 ఏళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి.. అంటే, 2.54 శాతానికి దిగిరావటం మరోపక్క కనిపిస్తోంది. ఇది నిశితంగా పరిశీలించాల్సిన అంశం. వ్యవసాయ రుణాల్లో నిరర్ధక ఆస్తుల గుర్తింపు ఎంతో జాప్యంతో కూడుకున్న విషయమనేది తెలిసిన సంగతే. ముఖ్యంగా వ్యవసాయ రుణాల రద్దు, పునర్వ్యవస్థీకరణ సందర్భాల్లో అసలు రుణాల్లో తిరిగి వచ్చేది ఎంత, రానిది ఎంత..? అనే అంశాన్ని నిర్ధారించటం ఎంతో పెద్ద కసరత్తు. అందువల్ల నిరర్ధక ఆస్తులు తక్కువుగా ఉన్నాయి కాబట్టి, అంతా బాగుందని భ్రమపడటానికి వీల్లేదు. ఒకపక్క గ్రామీణ ప్రాంత ఆదాయాలు క్షీణిస్తున్నాయి. మరోపక్క వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకునే రుణాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ రుణాలను ప్రభుత్వాలు రద్దు చేయాలనే డిమాండ్లు వినిపిస్తాయి. అందువల్ల 2026-27 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకుల ఆస్తి, అప్పుల పట్టీల్లో నిరర్ధక ఆస్తులు పూర్తిస్థాయిలో కనిపించకపోవచ్చు.

కింకర్తవ్యం..

ప్రస్తుత సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనటానికి ప్రభుత్వం సంసిద్ధంగానే ఉంది. తగిన విధానపరమైన నిర్ణయాలతో ముందుకు వస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో రూ.32.50 లక్షల కోట్ల వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. స్వల్పకాలిక వ్యవసాయ రుణాలకు వడ్డీ రాయితీ కొనసాగిస్తోంది. స్వయం సహాయక బృందాలు- బ్యాంకుల అనుసంధాన కార్యక్రమం (ఎస్ హెచ్ జీ బ్యాంక్ లింకేజి ప్రోగ్రామ్), పిఎం ముద్ర యోజన వల్ల గ్రామీణ రుణ వితరణ కొంత పెరుగుతుంది. మొత్తం బ్యాంకు రుణాల్లో కనీసం 10 శాతం చిన్న, సన్నకారు రైతులకు ఇచ్చే అప్పుల వాటా ఉండాలని ప్రాధాన్యతా రంగాలకు ఇచ్చే రుణ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, ఎంజిఎన్ఆర్ఇజిఏ కార్యక్రమాలకు నిధుల కేటాయింపు యథాతథంగా ఉంది.

కానీ ఆశయం వేరు. క్షేత్రస్థాయిలో అమలు వేరు. కిసాన్ క్రెడిట్ కార్డుల కింద జారీ చేసే రుణాల్లో క్షీణత ఆందోళన కలిగిస్తోంది. కింది స్థాయిలో రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి తగినంతగా రుణలభ్యత ఉండటం లేదని స్పష్టమవుతోంది. అదే సమయంలో గ్రామీణ ద్రవ్యోల్బణం, పట్టణ ద్రవ్యోల్బణం కంటే అధికంగా ఉంది. అంటే గ్రామీణ ప్రాంత ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. రైతులు అప్పుల కోసం బ్యాంకులకు బదులు వడ్డీ వ్యాపారులను అధికంగా ఆశ్రయించటం ఆందోళన కలిగించే పరిణామం. గ్రామీణ రుణపరపతి వ్యవస్థ వైఫల్యానికి ఇది బలమైన సంకేతం. బ్యాంకులు గ్రామీణ ప్రజలకు దగ్గరగా లేకపోవటం, సంక్లిష్టమైన దరఖాస్తు ప్రక్రియ, హామీ అవసరాలకు తోడు అప్పులు అధికంగా ఇవ్వటానికి బ్యాంకుల వద్ద తగినంతగా నిధుల లభ్యత లేకపోవటం ఈ పరిస్థితికి ప్రధాన కారణాలు.

బ్యాంకులు.. ముఖ్యంగా సహకార బ్యాంకులు ఏం చేయాలి?

ఇది నిరాశ చెందే సమయం కాదు. కఠినమైన, నిర్ణయాత్మకమైన చర్యలు చేపట్టాల్సిన తరుణం. స్పష్టమైన కార్యాచరణతో బ్యాంకులు ముందుకు సాగాలి.

1) ముందుగా వాణిజ్య బ్యాంకులు కిసాన్ క్రెడిట్ కార్డుల కింద జారీ చేసే రుణాలను సమీక్షించి రుణ పంపిణీని వేగవంతం చేయాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడికి లోనై ఉన్న తరుణంలో కిసాన్ క్రెడిట్ కార్డుల కింద రుణాల జారీని 'రిస్క్ మేనేజ్మెంట్' చర్యల పేరుతో తగ్గించటం సమర్థనీయం కాదు. బ్యాంకులు అప్పు ఇవ్వకపోతే రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు, అంతేగానీ అప్పు తీసుకోవటం మానుకోరు. దానివల్ల వారికి రుణభారం పెరిగిపోతుంది. బాగా అప్పుల పాలై ఆ తర్వాత మళ్లీ కొంతకాలానికి బ్యాంకులకు తిరిగి వస్తారు.

2) సహకార బ్యాంకుల టర్న్-అరౌండ్ ప్రణాళిక అమలును నాబార్డు, ఆర్బీఐ అత్యవసర ప్రాతిపదికన చేపట్టాలి. మూడేళ్లలో 400 సహకార బ్యాంకులు రూ.7,326 కోట్ల నష్టాలు నమోదు చేయటం సాధారణమైన విషయం కాదు. వ్యవస్థీకృత ముప్పునకు సంకేతం. అందువల్ల బ్యాంకుల పాలనా వ్యవహారాలను సంస్కరించటం, నిపుణులు- సమర్థులైన వారిని బ్యాంకులకు పాలనాధికార్లుగా నియమించటం, నిర్ణీత కాలవ్యవధిలో మూల ధన నిధులు సమకూర్చుకునేందుకు ప్రోత్సహించటం తప్పనిసరి.

3) బ్యాంకింగ్ రంగం తమ ఖాతాదార్ల సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషించి, ఆందోళనకరమైన సంకేతాలను ముందుగానే పసిగట్టే, డేటా ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను సమకూర్చుకోవాలి. ఈ దిశగా 'నాబార్డు ఆర్ఆసిఎస్ఎస్' ఎంతో విలువైన సంకేతం. 2026 జులై గణాంకాల ప్రకారం ఇప్పటికే రంగాల వారీగా క్రెడిట్- రిస్క్ సంకేతాలు కనిపించాలి. వ్యవసాయ రుణాలపై ఒత్తిడి ఉన్న ప్రాంతాల్లోని బ్యాంకులు ఆయా రుణ ఖాతాలను సమగ్రంగా పరిశీలించాల్సి (స్ట్రెస్ టెస్ట్) అవసరం ఉంది.

4) గ్రామీణ రుణపరపతి కార్యకలాపాల నుంచి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బిఎఫ్సీ) వెనక్కి తగ్గటాన్ని బ్యాంకులు- ఎస్ హెచ్ జీ అనుసంధాన కార్యక్రమాల ద్వారా భర్తీ చేయాలి. బలమైన సూక్ష్మ ఆర్థిక రుణ సంస్థలతో కలిసి రుణాలు జారీ చేసే విధానాలను ఆవిష్కరించాలి.

ముగింపు..

మనదేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ, 2018 నాటికి స్థూల నిరర్ధక ఆస్తులు పేరుకుపోయి, ఆస్తి అప్పుల పట్టీలు బలహీనపడి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిన చీకటి రోజుల నుంచి ఎంతగానో కోలుకున్నాయి. ఎంతో కష్టంతో వృద్ధి బాట పట్టిన బ్యాంకులు మళ్లీ అటువంటి సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితిని ఆహ్వానించటం సరికాదు. పట్టణ ప్రాంత రిటైల్ రుణాలు, ఎన్బీఎఫ్సీ హోల్ సేల్ రుణాల జారీతో లభించిన వృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎటువంటి స్వాంతన చేకూర్చలేదు. మనదేశంలో ఇప్పటికీ 45 శాతం మంది ఆధారపడి ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిశ్చబ్దంగా విచ్ఛిన్నం కావటాన్ని చూస్తూ ఊరుకోలేం. ఈ ఏడాది జులై నాటి నాబార్డు సర్వే వెల్లడించిన సంకేతాలు ఒక సంక్షోభ సూచిక మాత్రమే కాదు. ఇది బ్యాంకింగ్ రంగంలో ఆస్తి నాణ్యత, రుణాలకు గిరాకీ, అందరికీ బ్యాంకింగ్ సేవలు లభిస్తున్న తీరుతెన్నులకు (ఫైనాన్షియల్ ఇంక్లూజన్) ప్రతీక. ప్రతి నాలుగు గ్రామీణ కుటుంబాల్లో మూడు కుటుంబాలను ఆర్థికంగా నిస్తేజం ఆవిరించినప్పుడు, సహకార బ్యాంకులు వేల కోట్ల నష్టాలు నమోదు చేసినప్పుడు, దశాబ్దాలుగా బ్యాంకులు కార్యకలాపాలు సాగించిన చోట వడ్డీ వ్యాపారులు విజృంభిస్తున్నప్పుడు .. బ్యాంకింగ్ వ్యవస్థ ప్రేక్షక పాత్ర పోషించటం సమంజసమేనా..? వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందనటానికి ఈ కారణాలు సరిపోవా.

మన గ్రామాల్లో వ్యవసాయ భూములు పగుళ్లు బారుతున్నాయి. ఇది ఒక బలమైన సంకేతం. దీన్ని బ్యాంకుల, ముఖ్యంగా సహకార బ్యాంకులు సవాలుగా స్వీకరించటానికి సిద్ధం కావాలి.

గ్రామీణ భారతదేశంలో నెలకొన్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, నాబార్డు నివేదిక, సహకార బ్యాంకులు ఎదుర్కొంటున్న సంక్షోభంపై మీ అభిప్రాయాలు ఏమిటి? ప్రస్తుత పరిస్థితులను సరిదిద్దటానికి ఎటువంటి చర్యలు అవసరం..? మీ సూచనలు ఏమిటి? తెలియజేయగలరు.

నిరంతర అభ్యాసమే విజయానికి బాట



శ్రీమతి బుడతల ప్రతిభ
డిప్యూటీ మేనేజర్,
అనకాపల్లి బ్రాంచ్

హాయ్ ఫ్రెండ్స్

నేను మన ఈ వీసిబి న్యూస్ లెటర్ ద్వారా ఒక చిన్న విషయాన్ని అలాగే నా వ్యక్తిగత అనుభవాన్ని మీతో చెప్పాలని అనుకుంటు -న్నాను. రోజువారి పని ఒత్తిడి మరియు పనిభారం వల్ల మనం ఎంతో ముఖ్యమైన విషయాన్ని గురించి అస్సలు పట్టించు-కోవడం లేదు. ఇందులో నేను కూడా ఉన్నాను అనుకోండి.....! ఇదంతా ఎందుకు అసలు విషయం ఏంటో చెప్పమ్మా అంటారా? అసలు విషయం ఏంటంటే....! మనమంతా ఒక స్థాయి వరకు చదువుకొని, కొంతవరకు జ్ఞానాన్ని పొంది, ఇప్పుడు ఈ సంస్థలో పనిచేస్తున్న వాళ్ళమే. కొందరు వారియొక్క జ్ఞానం పెంపొందించుకుంటే మరికొందరు అసలు ఉన్నది చాలు అన్నట్లు ఉంటున్నారు. సమయం లేకనో వీలుకాకనో కుటుంబ బాధ్యతలు ఉండటం వల్లనో మనకు ఉన్న జ్ఞానాన్ని పెంచుకోలేకపోతున్నాం.

అంతవరకు దేనికి ప్రస్తుతం జరిగే కరెంట్ అఫైర్స్ గాని, మన చుట్టుపక్కల జరిగే విషయాల కోసం కూడా చాలా వరకు అవగాహన ఉండటం లేదు. కనీసం మనం చేసే పని కోసం కూడా మనకు సరైన అవగాహన ఉండడం లేదు. మనలాంటివాళ్ళ కోసమే అన్నట్లు మన మేనేజ్మెంట్ వారు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా పెట్టి నాలెడ్జ్ ఎన్హెన్స్మెంట్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కూడా పెడుతున్నారు. మనం ఏం చేస్తున్నాం. ట్రైనింగ్ కి వెళ్లి ,విని మళ్ళీ బ్రాంచ్ లోకి వచ్చేసి మళ్లీ మన పనులు మనం మామూలుగానే చేసుకుంటూ అన్ని మర్చిపోతున్నాం. మనం మెదడుకి పదును పెట్టి, నాలెడ్జ్ ఇంప్రూవ్ చేసుకుంటే ఇంకా మంచి స్థాయిలో ఉండగలం... ఉంటాం కూడా.

మనం చేస్తున్న పని మీద మనకి అవగాహన ఉంటే నలుగురికి చెప్పి ఇంకా మన సంస్థని ముందుకు వెళ్లేలా చూడొచ్చు. నాలెడ్జ్ ఇంప్రూవ్ చేసుకోవడం వల్ల కేవలం సంస్థకే కాదండోయ్ మనకి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది ఎలా.?

ఎలా అంటారా? ఒక చిన్న కథ అలానే నా యొక్క వ్యక్తిగత అనుభవం కూడా మీతో షేర్ చేస్తాను వినండి

ఒక ఊరిలో రామయ్య సోమయ్య అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు వాళ్ళిద్దరూ సుమారుగా ఒకే వయసు గలవారు. ఒకసారి వారి ఊరికి చిన్నతనంలో ఒక గురువుగారు వచ్చి అందరికీ ఉచితంగా చదువు నేర్పించారు. పెద్దవాడైన రామయ్య చదువు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, ప్రతిరోజు శ్రద్ధగా అక్షరాలు, లెక్కలు నేర్చుకున్నాడు. కానీ సోమయ్య చదువును అంతగా పట్టించుకోలేదు. ఆట పాటలతో కాలం గడిపాడు. కొన్నాళ్లకు వాళ్ళ ఇద్దరికీ తమ తండ్రి నుండి సమానమైన పొలం ఆస్తి వచ్చింది. రామయ్య అతను తెలివి తేటలతో చదువుకున్న జ్ఞానంతో కొత్త వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ ధరలు తెలుసుకొని పంటను బాగా పండించి అధిక లాభాలు పొందాడు. మంచి వ్యాపారవేత్తగా కూడా ఎదిగాడు. కానీ సోమయ్య లెక్కలు రాకపోవడం వల్ల మోసపోయి అప్పుల పాలయ్యాడు. అప్పుడు సోమయ్య తన తప్పును తెలుసుకొని, రామయ్య దగ్గరికి వెళ్లి "అన్న...! మనం ఇద్దరం సమానంగానే మొదలు పెట్టాం, కానీ నువ్వు మాత్రం గొప్పగా ఎలా ఎదిగావు?" అని అడిగాడు అందుకు రామయ్య నవ్వుతూ..... "తమ్ముడు నేను చిన్నతనంలో సంపాదించిన చదువు మరియు జ్ఞానం ఈ రోజు నన్ను ఈ స్థాయికి చేర్చాయి. చదువు అనేది కేవలం అక్షరాలు నేర్చుకోవడం కాదు, ఆలోచించే శక్తిని పెంచు కోవడం" అని చెప్పాడు. సోమయ్య తన తప్పును గ్రహించి ఆ వయసులోనే చదువుకోవడం ప్రారంభించాడు.

ఈ పైన చెప్పిన కథలో నీతి ఏంటంటే చదువు మరియు నిరంత అభ్యాసం అనేది మన జీవితాన్ని సులభతరం చేస్తాయి. మరియు మన భవిష్యత్తును బంగారుమయం చేస్తాయి.



ఈ కథలో నీతి నా నిజ జీవితంలో కూడా ప్రభావాన్ని చూపింది ఎలా అంటే ఒక రోజు నా ఫ్రెండ్ ఒకరు నన్ను ఒక బ్యాంకింగ్ సంబంధిత విషయం పై రీసెంట్ అప్డేట్ గురించి ఒక సందేహాన్ని అడిగారు. నేను యధాతధంగా పైన చెప్పినట్లు రోజు నా పని నేను రోబోలా చేసుకుంటూ చాలా బాగా చేస్తున్నానే అనుకుంటూ.... ఉన్న నాలెడ్జ్ ని అలానే ఉంచి, ముందుకు సాగుతున్న నాకు నా ఫ్రెండ్ అడిగిన సందేహం నిద్రలేపినట్లు అయ్యింది. ఆ సమయానికి నేను ఏదో ఒకటి తనకి చెప్పి మేనేజ్ చేసేసినప్పటికీ ఆ విషయం నన్ను పదే పదే కలవరపడేలా చేసింది. ఒక బ్యాంకులో వర్క్ చేస్తున్న నాకు ఈ విషయం తప్పకుండా తెలిసి ఉండాలి.. లేటెస్ట్ అప్డేట్స్ అన్ని నా మైండ్ లో ఉండాలి కదా...! నాకేంటి ఏమీ తెలియడం లేదు నేనే వెనుకబడి ఉన్నానా...? అన్న ఒక ఆలోచన నన్ను నా నాలెడ్జ్ ఇంప్రూవ్ చేసుకునే దిశగా ముందుకు తీసుకెళ్లింది. అదే సమయానికి కరెక్ట్ గా మనకు జనరల్ గా ట్రైనింగ్ ఇచ్చే లిస్టులో నా పేరు రావడం అవన్నీ ఒకేసారి జరిగాయి. ఇంకేముంది.....! నేను నేర్చుకుందాం అన్న సమయానికి ఈ అవకాశం రావడం నేను నేర్చుకోవడం జరిగింది. ఆ ట్రైనింగ్ లో నేను సుమారుగా ఐదు రోజులు క్లాస్లు విన్నాను. చక్కగా నేను ప్రతిరోజు ఒక టాపిక్ గురించి నేర్చుకున్నాను. నేను తెలుసుకోలేని విషయాలు అన్నీ చాలా వరకు అప్డేట్ చేసుకున్నాను. ఇదేదో చాలా బాగుందే మనం కూడా కొంత సమయాన్ని నేర్చుకోవడం పై పెడితే తప్పకుండా నేర్చుకోవచ్చు అన్న ఫీలింగ్ నాకు కలిగింది.

కాబట్టి మన ఇంతటితో సరిపోతుంది అని మనల్ని మనం మోసం చేసుకోకుండా ఇంకా నేర్చుకుంటే మనం ఎంతో కొంత జ్ఞానాన్ని సంపాదించుకునే వాళ్ళం అవుతాం. అంతేకాకుండా అది మన భవిష్యత్తుకి కూడా చాలా సహాయపడుతుంది.

మన మేనేజ్మెంట్ వారు మనల్ని నాలెడ్జ్ ఇంప్రూవ్ చేసుకునేటట్లు ఏర్పాటు చేసే ప్రతి శిక్షణ తరగతిని మనం సద్వినియోగం చేసుకోవాలి. అలాగే ప్రస్తుతం ఉన్న నాలెడ్జి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటే మన సంస్థ మరియు మనం ముందుకెళ్లడానికి,భవిష్యత్తు బాగుండడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఇంకా .....ఇదే ఫ్రెండ్స్ ఈసారి కి నా యొక్క చిన్ని ఆర్టికల్ ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన మీకు మరియు సహకార స్ఫూర్తికి అలాగే మేనేజ్మెంట్ వాళ్లకి అందరికీ థాంక్యూ సో మచ్.




Picture two people (both members of our bank) walking into a branch on the same afternoon.

- The first is a retired schoolteacher carefully depositing her life savings. She has worked hard for decades and now wants a safe place for her money, along with a decent return.
- The second is a young shopkeeper who needs a fair, low-interest loan to buy stock before the festival season. He hopes the bank will understand his needs and support his small business.

Here is the important twist: it is the same money. The teacher's deposit becomes the shopkeeper's loan.

The bank must keep both members satisfied while remaining financially strong itself.
This simple situation captures the essence of cooperative banking.
A cooperative bank is built on a constant balancing act between **helping people and managing money wisely.**







Understanding the Contradictions of Cooperative Banking



Dr. C. Krishna Mohan Rao
Director

Picture two people (both members of our bank) walking into a branch on the same afternoon. The first is a retired school teacher carefully depositing her life savings. She has worked hard for decades and now wants a safe place for her money, along with a decent return. The second is a young shopkeeper who needs a fair, low-interest loan to buy stock before the festival season. He hopes the bank will understand his needs and support his small business.

Here is the important twist: it is the same money. The teacher's deposit becomes the shopkeeper's loan. The bank must keep both members satisfied while remaining financially strong itself. This simple situation captures the essence of cooperative banking. A cooperative bank is built on a constant balancing act between helping people and managing money wisely.

A commercial bank exists mainly to maximise profit for its shareholders. A cooperative bank, on the other hand, exists primarily to serve its members. But this does not mean that a cooperative bank can ignore financial realities. It must earn, manage risk, recover loans, build reserves and remain financially sound. This creates a number of contradictions. These contradictions are not necessarily weaknesses. In many ways, they are at the heart of what makes cooperative banking different.

1. Mutual Help vs Financial Sustainability

The first and most fundamental contradiction is between mutual help and financial sustainability. In a cooperative bank, the same person can play different roles with different expectations. As a depositor, a member wants a higher interest rate on savings. As a borrower, the same member wants a lower interest rate on loans. As a co-owner, however, the member also wants the bank to remain financially strong so that deposits are safe and services continue.

This creates a difficult balancing act. If the bank sets deposit rates too high to please savers, its cost of funds rises. It may then have to charge higher interest on loans, making borrowing expensive. If the bank keeps loan rates very low to help borrowers, it may not be able to offer attractive returns to depositors. Savers may move their money elsewhere. The cooperative therefore has to find a reasonable middle path. It must protect the interests of both savers and borrowers while maintaining its own financial health.

The same contradiction appears in the relationship between member service and profitability. A commercial bank generally lends where it can earn the highest return with acceptable risk. A cooperative bank has a wider social responsibility. It tries to support farmers, small traders, artisans, salaried workers and other members who may genuinely need credit but may not be served by commercial banks.

But serving members does not mean that a cooperative bank should avoid earning a surplus. The bank needs earnings to build reserves, invest in technology, train employees and absorb losses arising from bad loans. Without adequate earnings, it cannot modernise or protect itself against risks.

Profit, therefore, should not be seen as the destination of a cooperative bank. It is the fuel that keeps the institution moving. The challenge is to earn enough surplus without allowing the pursuit of profit to replace the cooperative purpose.

2. Members as Owners and Customers

A second major contradiction arises from the dual identity of cooperative members. Every member is not merely a customer; a member is also a co-owner. In principle, this should create a sense of responsibility towards the institution.

In practice, however, many members behave like ordinary customers. They are mainly concerned with loan processing speed, interest rates, service charges and other immediate benefits. Some may not attend general body meetings, study the financial condition of the bank or take an active interest in the recovery of overdue loans.

This creates a gap between the idea of cooperative ownership and actual member behavior. A strong cooperative requires members to think beyond their individual transactions. They need to understand that delayed repayment by one borrower can affect everyone, that reserves protect all members and that active participation improves the quality of decisions.

Member education is therefore not a minor activity. It is an essential part of cooperative banking. Members need to understand that they are simultaneously users and owners of the bank.

3. Democratic Control vs. Professional Management

This question of ownership also leads to another important contradiction; democratic control versus professional banking. Cooperatives are based on the principle of “one member, one vote.” This prevents a wealthy individual from controlling the institution simply because he or she has more money. Democratic ownership is one of the distinctive strengths of the cooperative model.

But banking has become highly complex. Modern banks require specialized knowledge in credit appraisal, risk management, technology, accounting, compliance and financial regulation. Too much direct interference by members or elected directors in day-to-day banking operations can lead to poor decisions. At the same time, if professional managers become completely detached from members, the institution may lose its cooperative character and begin to resemble an ordinary commercial bank.

The answer is not to choose between democracy and professionalism. The better approach is to combine them. Elected representatives should determine broad policies, protect the cooperative purpose and exercise democratic oversight. Professional managers should be responsible for technical and operational decisions and should remain accountable for their performance. The cooperative works best when democratic ownership and professional management reinforce rather than undermine each other.

4. Social Purpose and Financial Discipline

A cooperative bank has a social purpose. It exists to serve its members and contribute to the welfare of the community. But social purpose cannot survive without financial discipline. This becomes particularly clear when a member approaches the bank for a loan during a period of financial difficulty. It may feel harsh to reject the application of someone who genuinely needs help. Yet approving a loan that the borrower cannot realistically repay can create a bigger problem. The resulting bad debt affects the bank's financial strength and ultimately puts the savings of other members at risk.

A cooperative bank therefore cannot confuse help with irresponsible lending. Helping an individual member of a cooperative is different from relaxing credit norms for a borrower. Credit discipline is actually a form of collective protection. Proper assessment of repayment capacity, careful monitoring of loans and timely recovery are not signs that the cooperative has abandoned its social mission. They are necessary to preserve the institution so that it can continue helping members in the future.

5. Small vs. Large:

The Contradiction of Scale Size creates another important contradiction in cooperative banking. Small cooperative banks often have a major advantage; closeness to their members. They may know the local economy, the businesses in the area and the personal circumstances of borrowers much better than large institutions. Personal relationships can create trust, and local knowledge can help the bank understand risks that may not appear in a formal financial statement.

But small size also creates limitations. A small cooperative may have limited capital, weaker technology infrastructure and less capacity to absorb unexpected losses. It may find it difficult to employ specialists in areas such as cybersecurity, risk management, digital banking and compliance.

As cooperative banks grow, many of these limitations can be reduced. Larger cooperative banks can access more capital, invest in better technology, employ specialised professionals and benefit from economies of scale. They can build stronger systems and spread the cost of modern banking infrastructure across a larger business base.

But growth creates its own danger. As the institution becomes larger, personal relation-ships may weaken. Members may begin to feel like ordinary customers rather than owners. Decisions may become more centralized and the institution may gradually lose its local character.

The challenge, therefore, is not simply to remain small or to become large. The real question is: How can a cooperative achieve useful scale without losing its cooperative spirit?

One possible approach is to combine the strengths of both. Technology, risk management and specialized services can be centralized where necessary, while local branches act as local cooperative banks by continuing to maintain close relationships with members and understanding local conditions, all while receiving financial and technological support from the central office. In this way, a cooperative bank can gain the efficiency and strength of a larger institution while retaining the human connection of a smaller one. The objective should not be “small versus large.” It should be “scale with cooperative character.”

6. Cooperative Principles and Banking Regulations

Cooperative banks also operate within two different legal and institutional frameworks. In India, cooperative legislation deals with matters such as membership, elections, democratic control and the distribution of surplus. Banking regulation, on the other hand, focuses on financial safety, capital adequacy, liquidity, management of bad loans and protection of depositors.

These two frameworks reflect two different dimensions of cooperative banking. The cooperative framework deals with member ownership and control of the institution and the distribution of cooperative benefits. In contrast, banking regulation is concerned with financial safety, capital adequacy, liquidity and risk management.

Both questions are important. Banking regulation protects the financial stability of the institution and the money entrusted to it. Cooperative principles ensure that ownership and control remain connected to members rather than outside investors.

At times, these requirements can create complexity and tension particularly when one act supersedes or prevails over the other, as is the case with recent amendments to the Banking Regulation Act. They should serve different purposes and complement each other. A cooperative bank needs both financial discipline and democratic accountability.

Understanding this dual character is essential for all stakeholders. The bank must be professionally managed and financially safe, but it must also remain faithful to the principles of cooperative ownership.

The Contradiction Is the Real Strength

The contradictions of cooperative banking are not necessarily defects. They are the core of its identity. A cooperative bank must earn money, but it should not exist only for profit. It must charge interest, but it should avoid exploiting its own members. It must maintain financial discipline, but it should not abandon its social purpose. It must compete in a modern financial system, but it should not lose its cooperative character. It must grow, but growth should not destroy the relationship between the institution and its members. It must use professional management, technology and commercial methods, but these should remain instruments for achieving cooperative objectives.

The ultimate goal, therefore, is not to choose between being a business and being a community organisation. The real objective is to remain commercially strong while preserving the spirit of mutual help and shared ownership.

A weak cooperative cannot serve its members for long. But a cooperative that becomes purely commercial may survive financially while losing the very purpose for which it was created. The strength of cooperative banking lies precisely in trying to hold these two sides together.

When cooperative banks manage this balancing act successfully, they can offer something that purely commercial institutions often cannot; financial services rooted in local relationships, democratic control, mutual responsibility and member welfare.

In an era of rapid technological change and increasingly large commercial institutions, the cooperative model continues to offer a distinct alternative. Its contradictions are real. But they are also the source of its lasting value.

The future of cooperative banking will depend not on eliminating these contradictions, but on managing them intelligently—by remaining financially strong without losing the spirit of cooperation.





విజయవాడలో వీసీబీ ప్రతిభా పురస్కార గ్రహీతలతో ఛైర్మన్ జె.వి. సత్యన్నారాయణమూర్తి, డైరెక్టర్లు చిన్నం కోటేశ్వరరావు, ఎన్. అంజయ్య, కె. శ్రీకాంత్‌బాబు, గుంటూరు వన్ టౌన్ బ్రాంచిలో ప్రతిభా పురస్కారం అందజేస్తున్న సుప్రసిద్ధ సహకారవేత్త, వీసీబీ పూర్వ ఛైర్మన్ మానం ఆంజనేయులు గారు

రూ.55.48 లక్షలతో మెరిట్ విద్యార్థులకు వీసీబీ క్యాష్ అవార్డ్స్

- 2025-26 విద్యా సంవత్సరంలో 788 మందికి విద్యా పురస్కారాలు
- నేటి వరకు 6,220 మంది విద్యార్థులకు రూ.3.31 కోట్లతో చేయూత
- విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గం ఆలోచనలకు ప్రశంసలు



శ్రీమతి వి.వి.బి. వరలక్ష్మి
ముఖ్య కార్యనిర్వహణాధికారిణి

సహకార అర్బన్ బ్యాంకింగ్ రంగంలో నూతన ఒరవడితో తెలుగు రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్న ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ 111 ఏళ్ళ ప్రస్థానంలో సభ్యుల పిల్లల్లో ప్రతిభావంతులకు 'విద్యా ప్రతిభా పురస్కారాల' పంపిణీ సహకార స్ఫూర్తిని చాటుతోంది. సభ్యులే యజమానులుగా వారి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలు, ఆకాంక్షలను నెరవేర్చుకునే ప్రజా సంస్థగా న్యాయాన్ని, సమానత్వాన్ని ప్రోత్సహించడంలో మన బ్యాంకు కొనసాగిస్తున్న కృషి ప్రత్యేకం. కేవలం ఆర్థిక కార్యకలాపాల సేవలకు మాత్రమే పరిమితం కాకుండా సభ్యుల సంక్షేమానికి సరికొత్త బాటలు వేస్తున్నది. ఈ క్రమంలో మన బ్యాంకు పూర్వ ఛైర్మన్, సుప్రసిద్ధ సహకారవేత్త మానం ఆంజనేయులు గారి నేతృత్వంలో పాలకవర్గం 2005వ సంవత్సరంలోతీసుకున్న నిర్ణయం ఏటా ఉత్తమ మార్కులు సాధించిన మన సభ్యుల పిల్లల్లో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

